## సీఎం పర్యటనకు భారీగా జన సమీకరణ



మాట్లాడుతున్న మందడపు నర్సింహారావు

రఘునాథపాలెం, నవంబర్ 1: ఈ నెల 5న ఖమ్మంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనకు భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకుడు మందడపు నర్సింహారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మండల ముఖ్య నాయకులతో కలిసి గురువారం మంచుకొండలో సభకు సంబంధించి జన సమీకరణపై సమావేశం ఏర్పాటు చేశారురు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలం నుంచి భారీగా జనాన్ని సమీకరిస్తున్నట్లు చెప్పారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా సభకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ఇన్‌చార్జ్ నూతలపాటి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మందడపు సుధాకర్, మందడపు మాధవరావు, ఆత్మ చైర్మన్ భుక్యా లక్ష్మణ్ నాయక్, భుక్యా రాము, ఉపసర్పంచ్ తేజావత్ రమేశ్, శంకర్, లాలు, భిక్షం, విజయరావు, మంద సంజీవరావు, లాలు, బిక్షం పాల్గొన్నారు.

# పదికి పది సీట్లు గెలుస్తాం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

### వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

కొణిజర్ల, నవంబర్ 2: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో పదికి పది సీట్లు గెలిపించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం కొణిజర్లలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడారు. జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు రూ. 80 వేల కోట్ల నిధులు ఇచ్చారని, కానీ మనం ఆయనకు ఆశించిన రీతిలో ప్రతిఫలం ఇవ్వలేకపోతున్నామన్నారు. ఈ సారి అందరిని కలుపుకొని పోయి పార్టీ కోసం పనిచేయాలని, అదే విధంగా అందరూ కష్టపడి పనిచేసి 10కు 10 సీట్లు గెలవాలన్నారు. వైరాలో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ కిలారు మాధవరావు, నాయకులు పోట్ల శ్రీనివాసరావు, పోగుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు నాగేంద్రమ్మ, ప్రకాశ్, ఖాదర్, బాబు, వెంకటలాలయ్య, సోందు, నాగయ్య, బాలు, భిక్షం, రవి, మట్టా బాబు, వడ్లమూడి శివ, రాజేశ్వరరావు, శకర్, నితీశ్, జలీల్‌పాషా, వెంకటి, నాగేశ్వరరావు, సీతారాములు, గాలీబ్‌పాషా, చాంద్ మియా, లక్ష్మయ్య, రామ, రామ్మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి సీఏఈఎస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి: ఎంఈవో



మాట్లాడుతున్న ఎంఈవో శ్యాంసన్

కొణిజర్ల, నవంబర్ 2: రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించనున్న స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్ సర్వే (సీఏఈఎస్) పరీక్షను ఇన్వెస్టిగేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో ఎం శ్యాంసన్ అన్నారు. గురువారం కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఏఈఎస్ పరీక్షపై ఇన్వెస్టిగేటర్లు, హెచ్‌ఎంలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3, 6, 9 తరగతులలో మండల వ్యాప్తంగా 1,150 మంది బాలబాలికలు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకే ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కోర్సు డైరెక్టర్ తనికెళ్ల హెచ్‌ఎం అబ్రహం పరీక్ష సందర్భంగా నిర్వహించాల్సిన వివిధ విధులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో కొణిజర్ల క్లస్టర్ హెచ్‌ఎం శాంతకుమారి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## మహిళకు 228రోజుల జైలు శిక్ష

కారేపల్లి, నవంబర్ 2: నాటు సారా తయారు చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన మహిళకు 228రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ సీఐ ఝుల్ఫీకర్‌అహ్మద్ తెలిపారు. కారేపల్లి క్రాస్‌రోడ్‌లోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏన్కూర్ మండలానికి చెందిన కుంద్రు కుమారి గత జూన్‌లో సారా కాస్తూ పట్టుబడిందన్నారు. ఆమెను స్థానిక తహసీల్దార్, మండల మెజిస్ట్రేట్‌కు బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ తనలో మార్పు రాకుండా మళ్లీ సారా కాస్తూ పట్టుబడిందన్నారు. దీంతో ఆమెకు 228రోజులు జైలు శిక్ష విధిస్తూ ఖమ్మం జిల్లా జైలుకు తరలించినట్లు చెప్పారు.

## అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, కబడ్డీ ఎంపికలు



ఎంపికలకు హాజరైన క్రీడాకారులు

ఖమ్మం సిటీ, నవంబర్ 2: ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాల అండర్-14 బాల, బాలికలకు అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, కబడ్డీ ఎంపికలు గురువారం నగరంలోని పటేల్ స్టేడియంలో జరిగాయి. పోటీలకు 450 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు. అథ్లెటిక్స్ సిద్దిపేట, హ్యాండ్‌బాల్ మంచిర్యాల, కబడ్డీ జనగాం పట్టణాల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు.

**బాలికల-14 అథ్లెటిక్స్ విభాగంలో..**

అథ్లెటిక్స్ 100 మీటర్లలో సీహెచ్ వేదశ్రీ, కే హారిక, 200 మీటర్లలో ఎం శ్రీవిధ్యధర, కే హారిక, 400 మీటర్లలో బీ దుర్గ, బీ వేదశ్రీ, 600 మీటర్లలో ఈ వెన్నెల, బీ వేదశ్రీ, షాట్‌పుట్ విభాగంలో డీ మధుప్రియ, వై గౌరీప్రియా, డిస్కస్‌త్రో విభాగంలో సీహెచ్ వేదశ్రీ, డీ మధుప్రియ, లాంగ్ జంప్ విభాగంలో ఎం శ్రీవిధ్యధర, ఎం రూప, హైజంప్ ఎం హరిణి, బీ వాణి ఉన్నారు.

**బాలుర అండర్-14 అథ్లెటిక్స్ విభాగంలో..**

100 మీటర్ల విభాగంలో డీ లోకేష్, ఎన్ హేమంత్, 200 మీటర్ల విభాగంలో ఎన్ హేమంత్, డీ లోకేశ్, 400 మీటర్లలో పీ ముఖేశ్‌నాయక్, డీ మోహిత్, 600 మీటర్లలో పీ ముఖేష్‌నాయక్, ఎన్ హేమంత్ ఉన్నారు. డిస్కస్‌త్రో విభాగంలో ఎస్‌కే ముజాబ్, పీ వికాస్, లాంగ్‌జంప్‌లో కే జోగయ్య, పీ సాయిచరణ్, హైజంప్‌లో ఎం జశ్వంత్, పీ అజయ్ ఎంపికయ్యారు.

**హ్యాండ్‌బాల్ అండర్-14 బాలుర విభాగంలో..**

డీ లక్ష్మణ్, కే హర్ష, జీ లింగస్వామి, జే గౌతమ్, కే లోకేష్, జీ అక్షయ్, ఎస్‌డీ ఇమ్రాన్, గోపీచంద్, కృష్ణ, వర్షిత్, ఎండీ అస్లాం, ఎర్రయ్య, ఎం కృష్ణతేజ, డీ సాయి హర్షిత్, టీ దినేష్, ఈ పవన్‌సాయి,

**హ్యాండ్‌బాల్ అండర్-14 బాలికల విభాగంలో..**

కే అక్షయ బిందు, బీ తనుశ్రీ సజన, యువ తేజస్విని, షారోన్ ఉమాశ్రీ, మేఘన, భావన, ఇందు, త్రిపుర, ప్రీతి, అలేఖ్య, శృతి, గౌతమి ప్రతిభ కనబరిచారు. కబడ్డీ బాలురు, బాలికల విభాగంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక నిర్వహణలో జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి కే నర్సింహమూర్తి, అథ్లెటిక్స్ కోచ్ ఎండీ గౌస్, ఎండీ షఫి అహ్మద్, సుధాకర్, రవి, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ముజాహిద్దీన్, సైదేశ్వరరావు, కృష్ణ, వీర రాఘవయ్య, వై రామారావు, ఏ కృష్ణ, రంజాన్, లాలయ్య, రాము, వీరన్న, చంద్రశేఖర్, రాంబాబు, సుజాత, హర్షిత, ఎం అంజయ్య, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలి

### 'ఫ్లాగ్‌మార్చ్'లో అడిషనల్ డీసీపీ ప్రసాదరావు



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

రఘునాథపాలెం, నవంబర్ 2: ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని అడిషనల్ డీసీపీ ప్రసాదరావు సూచించారు. గురువారం రఘునాథపాలెం మండలంలోని పాపటపల్లి, బూడిదంపాడు, మంచుకొండ గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఖమ్మం సీపీ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో 'ఫ్లాగ్‌మార్చ్' నిర్వహణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలకు ప్రజలు సహకరించాలని కోరారు. పల్లెల్లో ప్రశాంత వాతావరణం అందించి ప్రజలకు భద్రత కల్పించేందుకు గానూ సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కవాతు నిర్వహించినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. రఘునాథపాలెం సీఐ రామకృష్ణ, ఎస్సై కొండలరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న సాధికారత కోసమే 'రైతువేదికలు'

- **నియోజకవర్గంలో 31 రైతువేదికల నిర్మాణం**
- **ఉపయోగకరంగా ఉన్నాయంటున్న రైతులు**



కొత్తూరులో నిర్మించిన రైతువేదిక

సత్తుపల్లి, నవంబర్ 2: వ్యవసాయ రంగం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతువేదికలు సద్వినియోగం అవుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో నూతనోత్తేజాన్ని కల్పించి పంటల సాగులో నూతన పద్ధతులపై మార్కెట్ విధానంపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడంతో పాటు ఒకేచోట రైతన్నలు సమూహంగా ఏర్పడి పంటల సాగుపై చర్చించేందుకు ఈ రైతువేదికలు చక్కని వేదికగా నిలిచాయి. నియోజకవర్గంలో రూ.6.8కోట్లతో 31 రైతువేదికలను నిర్మించారు. ఐదు మండలాల్లో క్లస్టర్ల వారీగా రైతువేదికలు నిర్మించేందుకు ప్రభుత్వం ఒక్కో రైతువేదిక నిర్మాణానికి రూ.22 లక్షలు కేటాయించగా నిర్మాణం చేపట్టారు. సత్తుపల్లి మండలంలో 4, పెనుబల్లి మండలంలో 7, కల్లూరు మండలంలో 7, వేంసూరు మండలంలో 5, తల్లాడ మండలంలో 8 రైతువేదికలను నిర్మించారు. రైతువేదికల్లో ఆయా క్లస్టర్ పరిధిలోని రైతులతో వ్యవసాయ అధికారులు సమావేశమై నూతన పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పంటల సాగుపై అద్భుతమైన ప్రణాళికలు రూపొందించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ బాసటగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ సార్‌కు తమ మద్దతు అంటూ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎంతో ఉపయోగపడుతున్నాయి ..



వ్యవసాయ రంగంలో నూతన పంటల సాగుపై వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకునేందుకు రైతువేదికలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయడం హర్షణీయం. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు.

**- మేకా చెన్నారెడ్డి, రైతు, కొత్తూరు, సత్తుపల్లి మండలం**

### గతంలో స్థలం ఉండేది కాదు..



గత ప్రభుత్వాల హయాంలో రైతులు ఒకచోట సమావేశం కావాలంటే స్థలం లేక ఇబ్బందులు పడేవారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతువేదికల నిర్మాణం చేపట్టారు. రైతులంతా ఒకదగ్గరే సమావేశం అయ్యేందుకు అన్ని వసతులతో వేదికలు నిర్మించడం హర్షణీయం.

**- తుంబూరు దామోదరరెడ్డి, రైతు, సదాశివునిపాలెం, సత్తుపల్లి మండలం**